# కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం: యం.ఎల్.ఏ కోట్ల సూర్య

**డోన్, జూన్19, ప్రభాతవార్త**

డోన్ పట్టణంలోని వాసవినగర్, ఆటోనగర్ కాలనీల్లో బుధవారం రోజు డోన్ యం.ఎల్.ఏ కో ట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి పర్యటించారు. కాలనీ వాసులతో ఆయన మాటమంతి కలిపారు. కాలనీ ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. కాలనీల్లో ఉన్న మహిళలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. మాకు సి.సి రోడ్లు లేకపోవడం వలన మురుగునీరు, వర్షపు నీరు రోడ్ల పైనే నిలిచి దుర్గంధభరితంగా తయారు అయిందన్నారు. డ్రైనేజీ కాలువలు లేక నీరు పొయ్యే మార్గం లేకపోయిందన్నారు. అదికారుల దృష్టికి గత ప్రభుత్వంలో చాలసార్లు తీసు కొని వచ్చామన్నారు. ఎవరు మా కాలనీ వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. త్రాగునీటి



కోళాయిలు లేవని కొందరు దృష్టికి తీసుకొని వచ్చారు. దీనికి యం.ఎల్.ఏ స్పందిస్తూ అదికారుల ను ఈ కాలనీ సమస్యలు త్వరలో పరిష్కరించడానకి నివేదికలు ఇవ్వాలన్నారు. వీలైనంత త్వ రలో ఈ కాలనీలో సి.సి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. త్రాగునీటి వసతిని వె ంటనే కల్పిస్తామన్నారు. మాకు రహదారి సమస్య ఉందని కాలనీ వాసులు ఆయన దృష్టికి తీ సుకొని వచ్చారు. దీనిని కూడ త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నా యకులు ఫణిరాజ్, కేశన్నగౌడు, వలసల రామకృష్ణ, ఆంజనేయులుగౌడు, పాలరాజు, రెవెన్యూ అదికారులు, మున్సి ఫల్ అదికారులు, సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# రహదారి నిర్మించారు.. వంకలపై వంతెనలు మరిచారు..!

**- ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు - పట్టించుకోని అధికారులు**



**పాములపాడు, జూన్ 19, ప్రభాతవార్తః** మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పంచాయితీరాజ్‌శాఖ ప్రతిఏటా కోట్లాది రూపాయలను హెచ్చిస్తుంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం, గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా వెరసి గ్రామీణ రహదారులు అధ్వాన్నంగా మారుతున్నాయి. ఈకోవలోనే మండల పరిధిలోని వేంపెంట - ఆత్మకూరు బిటి రహదారి మార్గంలో రెండు వంకలు గుంతలమయంగా దర్శనమిస్తు న్నాయి. గత ఏడాది భానుముక్కల టర్నింగ్ నుంచి 2 కిలోమీటర్ల వరకు రూ.1.08 కోట్లతో బిటి రహదారి నిర్మాణం చేపట్టారు. అలాగే ఇటీవల అక్కడి నుంచి వేంపెంట సమీపంలోనే గుండలవాగు వంతెన వరకు 4 కిలోమీటర్ల మేర రూ.3.23 కోట్లతో బిటి రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. కాగ గుత్తేదారు నిర్లక్ష్యం సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో బిటి రహదారిపై ఉన్న 2 వంకల మరమ్మత్తు పనులను గాలికి వదిలేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వంకలపై వంతెన నిర్మాణాలు చేపట్టాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నా ఆ దిశగా చర్యలు చేపట్టక పోవడంతో రాత్రి సమయాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రహదారి నిర్మాణం చేపట్టారు కానీ వంకలపై వంతెనలు ఏర్పాటు చేయలేదని గ్రామీణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిధులు సరిపోలేదన్న సాకుతో గుంతలమయంగా మారిన వంకలపై సిసి రహదారి నిర్మాణం గానీ, కల్వర్టులు గానీ ఏర్పాటు చేయక పోవడంతో పలు విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంకలపై గుంతలను పూడ్చి చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**నిధులు మంజూరు కాలేదుః** పంచాయితీ రాజ్ ఎఈ - వేంపెంట - భానుముక్కల టర్నింగ్ బిటి రహదారి నిర్మాణంలో భాగంగా వంకలపై కల్వర్టు, సిసి రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ప్రతిపాదించాం. నిధులు మంజూరు కాలేదు. నిధులు మంజూరైతే పనులు చేపట్టాలని గుత్తేదారుకు అదేశిస్తాం.

# దేవదాయశాఖ భూములు.. అన్యక్రాంతమేనా..!?

- చెన్నకేశవ, వెంకటేశ్వరస్వాముల భూములు కనుమరుగు
- అధికారంలో ఏ నాయకుడు ఉంటే ఆ నాయకుడు కబ్జా
- రెవెన్యూ రికార్డులలో తారుమారవుతున్న.. దేవదాయ శాఖ భూములు
- తప్పుచేసిన విఆర్‌ఓపై సస్పెండ్ వేటు పడేనా?
- నిద్రమత్తు వీడని దేవదాయశాఖ అధికారులు



ఆత్మకూరు జూన్19, ప్రభాతవార్త: ప్రస్తుతం నంద్యాల జిల్లా, శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల పరిధిలో శ్రీ వెంకటేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి ఆలయ భూములను ప్రతి సంవత్స రానికి ఒక్కసారి అధికారంలో ఎవరుంటే ఆ నాయకుడు భూములను కబ్జా చేసుకుంటూ వస్తున్నారు. ఆత్మకూరు మండలంలోని అమలాపురం, కృష్ణాపురం, ఆత్మకూరు పలు గ్రామీణ ప్రాంతాలలో దేవదాయశాఖ భూములను వందల ఎకరాలలో ఉండేది. రోజు రోజుకు ఆ భూమి హరతి కర్పూరంలా హరించి పోతుందని చెప్పవచ్చు. చివరకు పదుల సంఖ్యలో భూమి విస్తీర్ణం మిగులుతుందనే ఆవేదన భక్తాదులు చెందుతున్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని పాములపాడు మండలంలో చెన్నకేశవుల స్వామి మాన్యం భూములను కబ్జా చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. రెవెన్యూశాఖ, దేవదాయశాఖ అధికారులు కలసి దేవుని భూములను అన్యక్రాంతానికి గురవుతున్న మాముల మత్తులో మునిగి తెలుతున్న అధికారుల తీరు మారకపోవడంతో నేడు చివరకు రెవెన్యూ రికార్డులు, దేవదాయశాఖ రికార్డులు తారుమారు చేసే దుస్థితికి దిగజారిందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ భూములతో పాటు దేవదాయశాఖ భూములను కబ్జా చేసుకుంటూ వెళ్తూన్న అక్రమార్కులపై టిడిపి ప్రభుత్వంలో ఆ భూములను తిరిగి భూములేని నిరుపేద కుటుంబాలకు పంపిణిచేసే విదంగా చొరవ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆత్మకూరు నడిబొద్దున వైసిపి నాయకుడు కనుసైగలో దేవదాయశాఖ భూమి కబ్జా... వివదాస్పదంగా మారిన దేవదాయశాఖ భూములు కబ్జా చేసేందుకు గత ప్రభుత్వంలో పనిచేసిన వైసిపి నాయకుడు సైగలో.. 2లో

**ఒక్కప్పుడు దేవుళ్ళను పూజించేందుకు హారతులు, కళ్యాణం జరిపించేందుకు దేవదాయశాఖ భూములను వేలం పాటలో వచ్చిన డబ్బుతోనే వేదపండితుల జీతాలు, ఆలయ అభివృద్ది, ఆలయానికి వచ్చే భక్తాదులకు ప్రతి పండుగకు విద్యుత్ కాంతుల దీపాలతో దేవుళ్ళ దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే వారు. ప్రస్తుతం నేటి సమాజంలో భూమి విలువ అధికంగా కావడంతో చివరకు వేల ఎకరాలలో ఉన్న దేవదాయశాఖ భూములను అన్యక్రాంతం చేస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కుల భరతం పట్టడంలో ఆశాఖ అధికారులు నేటికి నిద్రమత్తు వీడడం లేదని పలువురు భక్తాదులు విమర్శలు కురిపిస్తున్నారు.**

# కోట్ల సుజాతమ్మనా..మజాకా..!

**: కోట్ల గెలుపులో కీలకంగా మారిన మాజీ ఎమ్మెల్యే**
**: మంత్రి పదవి రాకపోవడం కార్యకర్తలలో నిరాశ**
**: అభివృద్ధి మాంత్రికుడు బుగ్గనపై ఘన విజయం**



**రాజకీయాలలో నారీశక్తి కీలకపాత్ర పోషిస్తోంది.రాష్ట్ర రాజకీయాలను సైతం మహిళామణులు శాసిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఏకపక్షంగా అధికారాన్ని టిడిపికి కట్టబెట్టారనడంతో అతిశయోక్తి కాదు.**

**ప్యాపిలి జూన్19 ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలు, నాయకులు కూడ సంక్షేమ పథకాలలో నారీమణులకే పెద్దపీట వేస్తున్నారు. మహిళ చేతుల్లోనే సంక్షేమ పథకాలను పాలకులు పెడుతున్నారు. ఆడవారు తలుచుకుంటే ఏమైనా చేస్తారని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ నిరూపించారు. డోన్ నియోజక వర్గంలో దశాబ్దాలుగా కోట్ల కుటుంబానికి విజయం దక్కని పరిస్థితులలో 2004 ఎన్నికలలో డోన్ నుండి కోట్ల వారి కోడలైన కోట్ల సుజాతమ్మ పోటి చేసి విజయం సాధించారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత జరిగిన ఎన్నికలలో కొంతమంది నమ్మకద్రోహంతో స్వల్ప తేడాతో పరాజయం చెందారు. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఆలూరు నియోజకవర్గానికి మారినప్పటికి అక్కడ కూడ తిరుగులేని నాయకురాలిగా కోట్ల సుజాతమ్మ కీలకపాత్ర పోషించారు. డోన్ నుండి విజయం సాధించి ఆర్థికశాఖ మంత్రిగా డోన్ అభివృద్ధి మాంత్రికునిగా నిలిచిన బుగ్గన రాజారెడ్డిని డీకోనడం కోసం బలమైన అభ్యర్థులను దింపాలని భావించిన టిడిపి అధిష్టానం కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని బరిలో దింపింది. 2లో

# రాజీనామా చేసిన వాలంటీర్లు.. వైసీపీ సానుభూతిపరులే..!?

**- రాజీనామాచేయని వారితోనే పనుల నిర్వహణ**



**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధిః** ఇటీవల జరిగిన ఎన్నికల్లో వాలంటీర్ల చూపించిందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. వైసీపీ అధికారంలోకి రాగానే వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో వాలంటీర్లు వైసీపీకి మద్దతుగా నిలుస్తారని చెప్పి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఎన్నికల సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం వాలంటీర్లకు ఎటువంటి బాద్యతలు అప్పగించవద్దని అదేశించింది. టిడిపి ఫిరా ్యదుతోనే ఈసి అంక్షలు విధించిందని ఆ పార్టీ అధికారంలోకి వస్తే వాలంటీర్ వ ్యవస్థను రద్దుచేస్తుందని వైసీపీ పెద్ద ఎత్తున ప్రచారంచేసింది. ఈసి అంక్షలు విధించడంతో పలువురు వాలంటీర్లు పదవులకు రాజీనామాలు చేసి వైసీపీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో వాలంటీర్లు మాట మార్చారు. వైసీపీ నేతలు కొందరు తమతో బలవంతంగా రాజీనామాలు చేయించారని తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలని వాలంటీర్లు కోరుతు న్నారు. తాజాగా దీనిపై మంత్రి బాలవీరాంజనేయసా ్వమి స్పందించారు. ఆయన మీడియాతో రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని క్లారిటి ఆయన ఇచ్చారు. కానీ ఎన్నికల సమయంలో ఉదో ్యగాలకు రాజీనామా చేసిన వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకోబోమని మంత్రి తేల్చి చెప్పారు. రాజీనామా చేయకుండా ఉద్యోగంలో వున్న వాలంటీర్లతో పనిచేయించు కుంటామని మంత్రి స్పష్టం చేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లు వైసీపీ సానుభూతి పరులనే ఆరోపణల నేపద్యంలో వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవద్దని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తో ్తంది.

# శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డాను కలిసిన డిఈఓ

**ఆత్మకూరు/పాములపాడు జూన్ 19, ప్రభాతవార్తః**

ఆత్మకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకు ముందు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డాకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర ్బంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో గిరిజన తాండాలు, చెంచు గిరిజన గూడెంలలో, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న విద్యార్థుల సంఖ్యను పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో బడిఈడు పిల్లలందరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తు పాఠశాలకు వచ్చేవిధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అలాగే విద్యాపరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని తెలిపారు. సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించి విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఈఓ వెంట ఆత్మకూరు ఎంఈఓ బాలాజీ నాయక్, నంద్యాల ఎంఈఓ బ్రహ్మం నాయక్, ఐఈ సమన్వయకర్త రఘురామిరెడ్డిలు పాల్గొన్నారు.



# ఆక్రమణకు గురైన.. వంక..!

**- కబ్జా చేసి వంకను పూడ్చేసిన రైతులు**



**చాగలమర్రి ,జూన్ 19, ప్రభాతవార్త:** మండలంలోని డీకొత్తపల్లె గ్రామంలో గ్రామ సమీపంలోని వంక ఉంది. ఆ వంక గ్రామం ఏర్పడినప్పటి నుంచి వర్షపు నీరు ప్రవహిస్తుంది. కొందరు రైతులు తమ పొలాలకు సమీపంలో ఉన్న వంకను కబ్జా చేసి ఆక్రమించి చదువును చేసి వ్యవసాయ భూమిగా మార్చడంతో సుమారు 20 కిలోమీటర్ల దూరం నుంచి ఆ వంకలో నీరు ప్రవహించాల్సి ఉండగా ఆ నీరు వంకలోకి వెళ్లకుండా రైతులకు పొలాలకు వెళ్లే రస్తాలో పారుతుండడంతో పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో పై భాగాలల్లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు పడుతుండడంతో వర్షపు నీరు భారీగా వస్తుంది. వంకను రైతులు కబ్జా చేసి ఆక్రమించుకోవడంతో ఆ నీరు గ్రామంలోకి ప్రవహించి లోతట్టు ప్రాంతాల్లో నిల ్వ ఉన్నాయి. ఆ నీటి వల్ల గ్రామంలో రోగాలు ప్రబలే అవకాశం ఉంది. ఉధృతంగా వర్షపు నీరు రావడంతో వంక ఆక్రమణకు గురికావడం వల్ల రైతుల పొలాలకు వెళ్లే రస్తా వెంబడి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడికి రైతులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రస్తా వెంట కొన్ని వందల ఎకరాలు ఉండడంతో అక్కడికి వెళ్లి వ్యవసాయం చేసుకోవడానికి కష్టంగా ఉందని గ్రామంలోని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంకను కబ్జాచేసిన రైతులను గుర్తించి వంక ప్రవహించే స్థానంలో వరద నీరు పోయేవిధంగా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు అధికారులను కోరుతున్నారు.

# మద్యం ప్రియులను నిలువునా దోచుకుంటున్న బార్‌లు

**: చోద్యం చూస్తు ఎక్సైజ్ శాఖ**

**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లాలో మద్యం ప్రియులను బార్ల పేరిట నిలువుగా దోచుకుంటు న్నారు. గత ప్రభుత్వంహాయంలో వైన్సుల్లో దొరకని మద్యం బార్ ్ల యందు దొరుకుతుండటముతో చాలా మంది అక్కడికి వెల్లుతుండ టముతో ఇదే అదునుగా బావించి మద్యం ప్రియునలు బార్ల యందు నిలువుగా దోచుకుంటు న్నారు. ఒక క్వాటరు సీసామీద అదనముగ రూ 70 రూపాయులు వసూలు చేస్తు న్నారు. దీనికి తోడు ఎసి అంటు ప్రత్యేకంగా మరింత డబ్బులు లాగుతునా ్నరు. ఇప్పటికే మద ్యం దరలు అకాశమను అంటుతున్న తరుణంలో ఈ బార్‌లు వీరిని నిలువున దోచుస్తున్నారు. వైన్ షాపులు యందెఉ అన్‌లైన్ చేయడము ఫోన్ పే లేని నూటికి 80శాతము మద్యం ప్రియులు బార్‌లను అశ్రియిస్తున్నారు. దీనికితోడు వైన్సుషాపులు యందు జె బ్రాండ్లు విక్రయిస్తుడముతో బార్‌లే దిక్కుఅంటు అక ్కడి చేరుతున్నారు. బార్ అంటే అక్కడే కూర్చుని మద్యం సేవిస్తే వారు అదనముగా మద్యం రేటు వేయాలి. కాని అక్కడికి వెల్లి కొనుగోలు చేసిన క్యాటరుపై అదనము 70వసూలు చేస్తున్నారు., ఇదేమంటే ఇంత మా దగ్గర ఉన్నది మంచి పరుకు అంటు చెబుతున్నారు. పగలంతా కాయ కష్టము చేసిన కార్మికులు రాత్రి సమంఓలో కాసంత రిల్యాక్షకోసం అక్కడికి వెల్లి మద్యంసేవిస్తే వారు పగలు చేసిన కష్టము మొత్తం అక్కడే లాగి వేసుకుంటున్నారు. ఉదాహరణకు ఒక అపన్ బాటిల్ ఖరీదు రూ 710 ఉంటే వారు దానిపే రూ 1000వసూలు చేస్తున్నారు ఇదేమంటే ఇది బార్ అంటునా ్నరు., వీటిని కంట్రోల్ చేయాల్సిన అ శాఖ అటు వైపు కన్నెత్తి చూస్తే ఒట్టు కాని నెల నెల వారికి చేరాల్సిన మొత్తం ఒకటవ తేదినే చేరుతుందనే అరోపనులు న్నాయి. ముఖ్యంగా సంజీవనరు గేటు, అలాగే బస్టాండు వద్ద ఉన్న రెండు బార్లు అలాగే నంద్యాల తాలూక పోలీసు స్టేషన్ సమీపములో అలాగే ఒక్కటేమిజిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఇదే తంతు నడుస్తున్నది. బెండరుస్పెండు అనప్ బాటిల్ ఖరీదు రూ 710అయితే దానిని రూ 1000వసూలు చేస్తు న్నారు. బిల్లు ఇంతే కాదా అంటే ఇక్కడే కాదు అన్ని బార్‌ల యందు ఇదేఊ రేటు అంటున్నారు. దీనితో మద్యం సేవించి వ్యక్తులు వారు చెప్పిన బిల్లు కట్టివేల్లాల్సిన దుస్థితి దాపురిస్తున ్నది ఒక ఫుల్ బాటిల్ అదనముగా రూ 580పైగా వసూలు చేస్తున్నారు అలాగే అక ్కడ తినుబండారాలు కూడా రూ 10అయితే దాని ఖరీదు అక్కడి రూ 50పైగా వసూలు చేస్తున్నారు. అలాగే వాటర్ బాటిల్ ఖరీదు మహా అంటే రూ 15 ఉంటుంది కాని అక్కడ రూ 25 వసూలు చేస్తున్నారు. అదేమంటె బార్‌అండీ అంటున్నారు అంటే బార్ అంటే దానికి పరిమితులండవా; వాటిని కంట్రోల్ చేసే నాదుడు లేడా. ఉన్నా కూడా వారు రారు. వస్తే వారికి నెల నెలా అందే అమ్యామ్యా అందదు. అంటే ఇలా ఎంత కాలం మద్యంప్రియుల జేబులు చిళ్లులు పడుతున్నా చూస్తు ఉండా ల్సి ందేనా? వీరి అగడాలకు అడ్డుకట్ట వేసే వారు లేరా?



# ఇంజనీరింగ్ అడ్మిషన్లకు రడీ..

**- బ్రాంచి ఎంపిక వెబ్ అప్సన్ ఎంపికలో... జూలై మొదటివారంలోనే కౌన్సిలింగ్**



**నంద్యాల విద్య, జూన్ 19, ప్రభాతవార్తః**

రాష్ట్రంలోని తిరుపతిలో ఉన్న పద్మావతి మహిళా యూనివర్శిటిలో స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ మహిళా విద్యార్థులకు ప్రత్యేకంగా నెలకొల్పిన మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ జూలై మొదటివారంలో ప్రారంభించనుంది. అడ్మిషన్లు వందశాతం కన్వీనర్ కోటాలోనే సీట్లు భర్తీచేస్తారు. ఈ యూనివర్శిటిలో నాలుగు బ్రాంచిలకు కలిపి 396 సీట్లు, సిఎస్ఈ, ఈసిఈ కోర్సుల్లో 120 సీట్లు ఉండగా, మరో 10 శాతం సీట్లు ఈడబ్ల్యుఎస్ కింద భర్తీ చేయనున్నారు. ఈఈఈ, మెకానికల్ బ్రాంచిలలో 60 సీట్లు మాత్రమే ఉన్నాయి. కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్, సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచి కోర్సులు ఉన్నాయి. ఈకళాశాలలో చదివిన విద్యార్థులకు అన్నిరకాల వసతులు ఉన్నాయి. ఈకళాశాలలో చదివిన విద్యార్థులకు ఎన్ఎంసి కంపెనీలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా సుమారు 70 శాతం ప్లేస్‌మెంట్స్ ఉద్యోగ అవకాశాలు పొందివున్నారు. కౌని ్సలింగ్‌కు పోయేటటువంటి విద్యార్థులు ఈఏపిసెట్ కార్డు, హాల్ టిక్కెట్, ఇంటర్మీడియట్ లేదా తత్సమాన మార్కుల జాబితా, ఎస్ఎస్‌సి మార్కుల జాబితా, బదిలీ సర్టిఫికెట్, 6 నుంచి 10 వరకు స్టడి సర్టిఫికెట్, ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, కుల ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్, రేషన్‌కార్డు, పాస్‌ఫోటోలు, విద్యార్థులు కౌన్సిలింగ్ సమయంలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# రెవిన్యూ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు**

**నంద్యాల, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధిః**



ఈనెల 20న నిర్వహించే రెవిన్యూ దినోత ్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా జూన్ 20న రెవిన్యూ దినోత ్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింద న్నారు. ఈ క్రమంలో భాగంగా గురువారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో రెవిన్యూ దినోత ్సవ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టరు వెల్లడించారు. మండలస్థాయి నుంచి జిల్లాస్తాయి వరకు రెవిన్యూపరిధిలో ఉత్సవాలు నిర్వహిస్తున ్నట్లు తెలిపారు. ఈసందర ్బంగా రెవిన్యూశాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందన్నారు. పదవీ విరమణ చేసిన రెవిన్యూ ఉద్యోగులను ఆ రోజు సన్మానించుకోవాలని ప్రభుత్వ ం సూచించినట్లు కలెక్టరు తెలిపారు.

# కోట్ల సుజాతమ్మనా..మజాకా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నియోజకవర్గానికి దశాబ్ధకాలంగా దూరంగా ఉన్నప్పటికి తమకు పట్టు ఉందని నిరూపించడానికి కోట్ల సుజాతమ్మ రంగంలోకి దిగి పావులు కదిపి విజయం సాధించారు. నియోజకవర్గంలో కీలక మండలంగా ఉన్న ప్యాపిలి మండలంపై ప్రత్యేక దృష్టి సారించి మండలం నుండి బుగ్గనకు మెజారిటీ రాకుండ చేయడమే కాకుండ కోట్లకు స్వల్ప మెజారిటిని రప్పించి ప్యాన్‌కు గండికొట్టారు. ఎన్నికల ప్రచార సమయంలో గతంలో తమ వెంట ఉన్న నాయకులను కలిసిసహకరించాలని కోరినప్పటికి వారి సహకారంలో లేనప్పటికి స్వయంగా కోట్ల సుజాతమ్మ ప్రతి పల్లెకు వెళ్ళి తమదైన శైలిలో నిర్వహించిన ప్రచారాల వల్లనే ప్రతి గ్రామంలో సైకిల్‌కు మెజారిటి రావడానికి దోహదపడిందని చెప్పవచ్చు. అంతే కాకుండ అభ్యర్థి కోట్ల సూర్యుడు అయినప్పటికి తానే అన్నిటికి ముందుండి ఎన్నికల ప్రచార రథాన్ని నడిపించడంతో పాటు నేనున్నాను అని భరోసాను కల్పించడంలో కోట్ల సుజాతమ్మ విజయం సాధించారని చెప్పవచ్చు. ఎక్కడైతే గతంలో స్వల్ప మెజారిటితో ఓటమి చెందామో అదే నియోజకవర్గం నుండి విజయం సాధించి తమ సత్తా ఏమిటో ప్రత్యర్థులకు అర్థమయ్యేలా చేయడంతో కోట్ల సుజాతమ్మ సఫలీకృతం అయ్యారని చెప్పడం అతిశయోక్తి కాదు. డోన్, బేతంచెర్ల మండలాలు, పట్టణాలలో కూడ ఎప్పటికప్పుడు కార్యకర్తలు, నాయకులలో సమీక్షలు, ప్రచారాలు చేయడంతో మంత్రి బుగ్గన సోంతమండలమైన బేతంచెర్లలో కూడ కోట్ల అత్యధిక మెజారిటి రావడంతో కోట్ల సుజాతమ్మ కీలకపాత్ర పోషించారు. నియోజకవర్గంలో మూడు మండలాల నుండి కోట్లకు వచ్చిన మెజారిటి రావడంతో డోకా లేకుండ పోయింది. డోన్ ఎమ్మెల్యేగా కోట్ల సూర్యుడు 6450 ఓట్ల మెజారిటితో బుగ్గనపై విజయం సాధించి తమకు తిరుగు లేదని నిరూపించారు. అయితే కోట్లకు మంత్రి పదవి రాకపోవడంతో కోట్ల కుటుంబానికి నిరాశ కలిగిసో_ంది. ఏది ఏమైన కోట్ల విజయం కీలకంగా మారిన కోట్ల సుజాతమ్మ రానున్న ఐదేళ్లల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కూడ ప్రధాన పాత్ర పోషించి ప్రజల అభిమానాన్ని పెంచుకుంటారని ఆశిద్దాం...

## సీఎం చంద్రబాబునాయుడు కురువలకు సముచిత స్థానం కల్పించాలి

**– కౌతాళం మండలాధ్యక్షులు కురువ వీరేష్ వినతి**



**కౌతాళంరూరల్, జూన్19, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లాలో ఉన్న కురువలకు టీడీపీ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబనాఆయుడు సముచిత స్థానం కల్పించాలని కర్నూలు జిల్లా కురువ సంఘం సహాయ కార్యదర్శి, కౌతాళం మండలాధ్యక్షులు కురువ వీరేష్ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కురువలను నమ్మి రెండు ఎంపీ, ఒక ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించిన చంద్రబాబునాయుడికి ముగ్గురిని గెలిపించి కానుకగా ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు కురువలకు ఒక మంత్రి పదవి ఇచ్చినందుకు చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నాడని హర్షం వ్యక్తం చేశారు. అలాగే కర్నూలు జిల్లాలో ఉన్న కురువలకు మా కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్పకు డీసీసీ బ్యాంకు ఛైర్మన్ పదవిని ఇవ్వాలని, అలాగే కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని వారు కోరారు. వీళ్లిద్దరూ పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ పార్టీ కోసం పోరాడుతున్నారని, టీడీపీ పార్టీని నమ్ముకొని పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేశరని చెప్పారు. ఇలాంటి వారికి తప్పకుండా పదవి ఇవ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కురువ రమేష్, కురువ శివకుమార్, అనుమేష్, భీరప్ప, దేవేంద్ర, రమేష్, వీరలింగ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవదాయశాఖ భూములు.. అన్యక్రాంతమేనా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** దేవదాయశాఖ భూమిని కబ్జా చేశారనే విమర్శలు ఆ పార్టీ నాయకులు అధికంగా చర్చించుకుంటున్నారు. రెండు వర్గాల మధ్య జరుగుతున్న ఈ భూమి వివాదస్పదంలో ఆత్మకూరు రెవెన్యూశాఖలో విధులు నిర్వహిస్తున్న ఓ విఆర్ఓ కాసులకు కక్కుర్తిపడి ఈ భూమిని వైసిపి నాయకుడి పేరుపై ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసిన్నట్లు విశ్వసనీయమైన సమాచారం. ఒకవైపు దేవదాయశాఖ అధికారులు మరో వైపు రెవెన్యూశాఖ అధికారులు కలసి ప్రభుత్వ భూములను డబ్బు ఉన్న మహరాజులకే కట్టబెట్టడం విశేషమని చెప్పవచ్చు. తప్పుచేసే అధికారులపై టిడిపి ప్రభుత్వంలో సస్పెండ్ వేటు పడుతుందా లేక అవినీతి అక్రమాలు చేసే అధికారులకు ప్రాధాన్యత ఇస్తారా అనే విషయాని వేచిచూద్దాం.

**దేవదాయశాఖ ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు టిడిపి ప్రభుత్వం పంపిణి చేసేనా...** అధికారంను అడ్డుపెట్టుకోని ఇష్టారాజ్యంగా దేవదాయశాఖ ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిరుపేదలైన ప్రజలకు భూమిలేకుండా చేసిన కొంత మంది అక్రమార్కులపై ప్రత్యేక నిఘా ఉంచి భూమిలేని నిరుపేద కుటుంబానికి టిడిపి ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి అన్యక్రాంతమైన భూములను పేద ప్రజలకు పంపిణిచేసే విదంగా టిడిపి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని పలువురు నిరుపేద కుటుంబాలకు చెందిన పేద ప్రజలు వాపోతున్నారు. అవినీతి అక్రమాలు చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలో పెవికల్ వీరులా సంవత్సరాల తరబడి కుర్చిలేకే పరిమితమైన అధికారుల పీఠాలు కదిలిస్తారా లేకపోతే అవినీతి అక్రమాలు చేసే అధికారులను ఆత్మకూరు ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలో విధులు నిర్వహిస్తారా అనే విషయం తెలియాల్సి ఉంది.

## అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలి



**బేతంచెర్ల ,జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేబా బుధవారం డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయు కారా ్యలయంలో అంగన్‌వాడీ వర్కర్స్ విస్తృతస్థాయి సమావేశం సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు యల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ గత నలభై ఏండ్లుగా మాతాశిశు సంరక్షణతోపాటు మరణాల రేటును గణనీయంగా తగ్గించడంలో కీలకపాత్ర వహిస్తున్నారని వారన్నారు. అయితే పాలకులు మాత్రం అంగన్‌వాడీల సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. కనీసం అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు, కూరగాయల బిల్లులు సైతం చెల్లించడంలేదన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, ఉచిత బీమాతోపాటు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాల్లు మధురవాణి, లక్ష్మి, రాధమ్మ, నారాయణమ్మ, విజయలక్ష్మి, గుల్జార్‌బీ, అధిక సంఖ్యలో అంగన్‌వాడీ వర్కర్స్, సీఐటీయు నాయకులు పాల్గొన్నారు.

## బడికి పోదాం కార్యక్రమంపై అవగాహన

**– ఎంఈఓ శ్రీదర్‌రావు**



**అవుకు, జూన్ 19, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం బడికిపోదాం కార్యక్రమంపై అవగాహనను మండల ఎంఈఓ శ్రీధర్‌రావు అధ్వర ్యంలో నిర్వహించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని ఆయన తెలిపారు. పిల్లలు వందశాతం బడిలో ఉండాలని మధ్యలో బడిమానేసిన పిల్లలను ప్రోత్సహించి బడిలో చేర్పించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి



**నందవరం, జూన్ 19, ప్రభాతవార్త:** మూడు సంవత ్సరాలు వయసు నిండిన పిల్లలందరిని అంగన్‌వాడీల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సుధామణి పేర్కొన్నారు. మండల పరిధిలోని ముగతి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్బంగా ఆమె మాట్లాడుతూ ప్రాదమిక విద్యలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మూడు సంవత ్సరాల వయసు నిండిన పిల్లలందరిని అంగన్వ్‌వాడీల్లో చేర్పించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు చొరవచూపించాలన్నారు. అంతేకాకుండా ఐదు సంవత ్సరాలు నిండిన పిల్లలను ఎలిమెంటరీ స్కూల్స్‌లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోఅందజేసే మలబద్ధకమైన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. చిన్నారులకు అందజేసే కేరళ పరికరాల ద్వారా విద్యాబోధన చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎమెలమ్మ, సౌభాగ్యం, సరస్వతీ, కుమునదేవి, శ్యామలా, హరిత స్కూల్ హెచ్‌ఎం, అయాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహా విద్యార్థినీలకు సాహిత్యపుస్తకాల విరాళం

**– ఆటవస్తువులను సైతం ఇచ్చిన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ...**

**వెల్దుర్తి, జూన్19, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఉన్న బిసి బాలికల వసతిగృహ విద్యార్థినీలకు బుధవారం హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, హిందీ పండిట్ గఫూర్ చేతుల మీదుగా సాహిత్య పుస ్తకాలు, ఆటవస్తువులను వార్డెన్ శైలజకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ దాదాపు 600 మంది బాలికల చదువుకుంటున్న ఈ వసతిగృహంలో వార్డెన్ అన్ని రకాల మౌలికవసతులు కల్పించి విద్యార్థినీలు బాగా చదువుకునేలా చర్యలు తీసుకున్నారన్నారు. తాము ఈ వసతిగృహంలో ఏర్పాటుచేసిన మినీ గ్రంథాలయానికి 1989-90వ పదోతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యాయులు కప్‌బోర్డును ఏర్పాటుచేయించి బహుకరించారు. రానున్న రోజుల్లో విద్యార్థినీల తోడ ్పటుకు పలు కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి బాలికల వసతిగృహ వార్డెన్ శైలజ, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, హిందీ పండిట్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే జైలుశిక్ష తప్పదు

**– వెల్దుర్తిలో ఎన్‌సిపిసిఆర్ ఛైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్..**



**వెల్దుర్తి, జూన్19, ప్రభాతవార్త :** బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే జైలుశిక్ష తప్పదని డోన్ సహాయకార్మిక అధికారి నీలిమసంధ్య అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో బుధవారం ఎన్‌సిపిసిఆర్ ఛైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బేకరీలు, మెకానిక్ షాపులు, కిరాణదుకాణాలు, హోటళ్లను ఆమెతో పాటు కర్నూలు-2, 3వ సహాయకార్మిక అధికారులు కేశన్న, రాంప్రసాద్‌లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలకార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం 1986 ప్రకారం 14 సంవత్సరాలు నిండని వ్యక్తిగా పిల్లవాడిని గుర్తించిందన్నారు. 2016లో ఈ చట్టం ప్రభుత్వంచే ఆమోదించబడిందని, జనవరి1, 2016లో అమలలోకి వచ్చిందన్నారు. అదనంగా ఈ సవరణ 14-18 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులను ప్రమాదకర ఉద్యోగాలు, ప్రక్రియల కోసం నియమించడాన్ని నిషేధించిదన్నారు. అలాకాదని పనిలో పెట్టుకుంటే అట్టి యజమానులకు 2 సంవత్సరాల జైలుశిక్ష, జరిమాన తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో డోన్, కర్నూలు-2, 3వ సహాయకార్మిక అధికారులు నీలిమసంధ్య, కేశన్న, రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చిన్నారులకు పాత పద్ధతిలోనే తరగతులు కొనసాగించాలి

కొత్తపల్లి, జూన్19, ప్రభాతవార్త : 1 నుంచి5 తరగతి లోపు చిన్నారులకు నంబర్ 117 రద్దుచేసి పాత పద్ధతిలోనే తరగతులు కొనసాగించాలని దుద్యాల స్పెషల్ పాఠశాల మాజీ చైర్మన్ రాజు కోరారు. ఆయన చిన్నారుల తల్లిదండ్రులతో కలిసి బుధవారం ఎంఈవో శ్రీరాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నంబర్ 117 రద్దుచేసి పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. ఎస్సీ కాలనీలోని చిన్నారుల జడ్పీ పాఠశాలరు వెళ్ళేందుకు సుమారు ఒక కిలో మీటర్ దూరం వెళ్ళాల్సి వస్తుందని రహాదారి వెంట నిత్యం వాహనాలు తిరుగుతుంటాయని చిన్నారులను బడికి పంపేందుకు భయంగా ఉందన్నారు. కావున అధికారులు సమస్యను పరిశీలించి జీవో నంబర్ 117 రద్దుచేసి పాత పద్ధతిలోనే తరగతులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓబులేసు, గోపాల్, ఆశోక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ అనిమియా వ్యాధిపై అవగాహన



**అవుకు, జూన్19, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో సికిల్‌సెల్ అనిమియా వా ్యధిపై బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డా.వినోద్‌కుమార్ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా డా.వినోద్‌కుమార్ మాట్లాడుతూ సికిల్‌సెల్ జను ్యలోపం వల్ల ఏర్పడే ఒక వ్యాధి అని దీని వల్ల రక్తంలోని హిమోగ్లోబిన్ ఉత్పత్తి లోపం ఉంటుందని ఆయన తెలిపారు. ఇది ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో గల గ్రామాల్లో మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున ్నట్లు ఆయన తెలిపారు. 40 సంవత ్సరాల లోపు గిరిజన జనాభా ఉన్న 2800 మందికి పరీక్షలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా డా.యమున మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి వ్యాధి నివారణ గురించి ప్రజలకు తెలియజేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. డా.నవీన్ మాట్లాడుతూ అనిమియా లక్షణాలు గల వ్యక్తులను గుర్తించి వారికి టెస్టు చేయడం వల్ల వ్యాధి నిర్ధారణ అయితే వ్యాధి గ్రస్థులను హైయర్ ఇన్సులెషన్‌కు రెఫర్ చేయాలని సిబ్బందికి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు వేణుగోపాల్‌రాజు, దానమ్మ, సిహెచ్‌ఓలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు సరిగా హాజరుకాని ఎస్‌జిటిపై చర్యలు తీసుకోవాలి



**ఆదోని, జూన్ 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో ఎంపిపి మెయిన్ స్కూల్‌లో పనిచేస్తున్న ఎం శ్రీనివాసులు(ఎస్‌జిటి)పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ బిజెపి నాయకులు మల్లికార్జున, దస్తగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, గాదిలింగ, శరనప్పలు కోరారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఎం శ్రీనివాసులు(ఎస్‌జిటి)గా పనిచేస్తున్నాడని అయితే ఏదో ఒక కారణంగా సెలవులు పెట్టి వెళుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈయనకు గుట్కా నమలడం అలవాటు ఉందని, పిల్లలను కొట్టడం జరుగుతుందని ఇలాంటి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వున్నారు.

## కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలను అరికట్టాలి



**బేతంచెర్ల ,జూన్ 19, ప్రభాతవార్త:** విద్యా సంవత్సరం మొదలవ్వక ముందు నుంచే కొనసాగిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాలను తుంగలో తొక్కి తామే స్వయంగా నిర్ణయించుకున్న ఫీజులను వసూళ్లు చేస్తూ పేద ప్రజలను పట్టి పీడిస్తున్నరన్నారు. అలాంటి విద్యా సంస్థల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఇకనైనా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల పై చర్యలు చేపట్టకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటు ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ప్రదీప్, మధుకిరణ్ తదితరులు ఉన్నారు.

## విధుల్లోకి తీసుకోవాలని గ్రామ వాలంటీర్ల వినతి



**పాములపాడు, జూన్ 19, ప్రభాతవార్త:** మండలంలోని మద్దూరు గ్రామ పంచాయితీలో పనిచేస్తు రాజీనామా చేసిన గ్రామ వాలంటీర్లు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని బుధవారం ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ కరుణ సాగర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వాలంటీర్ల మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్ల నిష్పక్షపాతంగా విధులు నిర్వహించామని తెలిపారు. ఎన్నికల సమయంలో నాయకుల ఒత్తిళ్ళ మేరకు రాజీనామా చేశామని పేర్కొన్నారు. తిరిగి తమఅందరిని విధుల్లోకి తీసుకోవాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో వాలంటీర్లు శివరాం, మధు, శ్యామలా, ప్రశాంతి, హాజ్మతుల్లా, నాగేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల ఆరోగ్యం పట్ల నిరంతరం జాగ్రత్తలు వహించాలి



**కర్నూలు విద్య, జూన్ 19, ప్రభాతవార్త:** వయోవృద్ధులు ఆరోగ్యం పట్ల నిరంతరం జాగ్రత్తలు వహించాలని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.జయ ప్రకాష్, జనరల్ ఫిజిషియన్ రంగనాయక్, చెవి, ముక్కు వైద్యనిపుణులు డా.బాలీశ్వర్ అన్నారు. వయోవద్దుల సంక్షేమం సంఘం అధ్వర్యంలో గురుబ్రహ్మ నగర్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈవైద్యశిబిరంలో వయోవృద్దుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజు, మాజీ అధ్యక్షులు సహదేవరెడ్డి, ఉపాధ్యక్షులు డా.ప్రభాకర్, అడ్వకేట్ పాపారావు, క్రిష్టఫర్ తదిరులు పాల్గన్నారు. డా.ఎం రంగనాయక సౌజన్యంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులను లయన్స్‌క్లబ్ అఫ్ కర్నూలు మెల్విన్‌జోన్స్ అధ్వర్యంలో లయన్ డా.రాయపాటి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.

## తెదేపా కార్యకర్త కోలుకోలేక మృతి

**– అంత్యక్రియలకు వెళ్లి సంతాపం ప్రకటించిన రైతుసంఘం మండల నాయకులు...**

**వెల్దుర్తి, జూన్19, ప్రభాతవార్త**

మండలంలోని చెరుకులపాడు గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త కొమ్ము రామాంజనేయులు(62) కుక్క కాటుకు గురై చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండల రైతుసంఘం నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు తెదేపా నాయకులతో కలిసి గ్రామానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అతని కుటుంబానికి తమ వంతుగా కొంత నగదును ఆర్థికసహాయంగా అందించారు. పార్టీ అభివృద్ ్దికి పాటుపడిన రామాంజనేయులు మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, పార్థయ్య, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు న్యాయం చేయాలి



**ఆదోని, జూన్ 19, ప్రభాతవార్త :** వాలంటీర్లకు న్యాయం చేయాలని వాలంటీర్లు సబ్ కలెక్టర్ శివనారాయణశర్మను కోరారు. బుధవారం ఆదోనిలో వాలంటీర్లు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేసి సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు మాట్లాడుతూ వైసిపి నేతల ఒత్తిడితోనే రాజీనామా చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి నాయకుల బెదిరింపులకు భయపడి రాజీనామా చేశామని మళ్లీ అధికారంలోకి వస్తామని వెంటనే విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇవ్వడంతోనే రాజీనామా చేసినట్లు వాలంటీర్లు తెలిపారు. కావున వాలంటీర్లకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సొసైటీలో ఓటుహక్కు ఉన్న ప్రతి రైతు తమ వివరాలను అందజేయండి

**చాగలమర్రి ,జూన్ 19, ప్రభాతవార్త:** చాగలమర్రి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ఓటుహక్కు కలిగి ఉన్న ప్రతి రైతు తమ వివరాలను అందజేయాలని చాగలమర్రి సొసైటీ సీఈవో ఉసేన్‌మియా కోరారు. బుధవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు కలిగిన ప్రతి రైతు ఆధార్ కార్డు, పాన్‌కార్డు, పొలం పాస్‌బుక్ జిరాక్స్, రెండు ఫోటోలు, వారి మొబైల్ నంబర్‌తో సహా తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. సొసైటీలను కంప్యూటీకరణ చేస్తున్నందున పైన కనబరిచిన సమాచారాలన్ని ఈనెల 30వ తేదిలోపు తమ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

## సికిల్‌సెల్ అనిమీయా పై అవగాహన



**చాగలమర్రి ,జూన్ 19, ప్రభాతవార్త:** చాగలమర్రి, ముత్యాలపాడు పీహెచ్‌సీల పరిధిలోని సచివాలయాల పరిధిలో ప్రపంచ సికిల్‌సెల్ అనిమీయా సందర్భంగా వైద్యాధికారులు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి ఇమ్రాన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి రక్తపరీక్షలు చేశారు. అలాగే ముత్యాలపాడు పీహెచ్‌సీ పరిధిలో ఆరోగ్య విస్తరణాధికారులు జి.వెంకటేశ్వర్లు మరియు కె.వి.సుబ్బరాయుడులు సికిల్‌సెల్ అనిమీయా వ్యాధి పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికిల్‌సెల్ అనిమీయా లక్షణాలు రక్తహీనత, కళ్ళ పసుపు రంగులోకి మారడం, శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు, తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు ఉండడం ఈ వా ్యధి లక్షణాలన్నారు. 2047 నాటికి ఈ వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా అన్ని సచివాలయాల గ్రామాల పరిధిలో విస్తృతంగా అవగాహన సదుస ్సలు నిర్వహిస్తున్నమన్నారు. అలాగే చాగలమ ర్రి పట్టణ సమీపంలోని మూడవ సచివాలయం పరిధిలోని చెంచుకాలనీలోని గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ సురేంద్ర, ల్యాబ్ టెక్నిషియన్ నాయక్, సీహెచ్‌వో వెంకటమ్మ, ఏఎన్‌ఎం సంధ్య, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవండి.. తల్లిదండ్రులకు గౌరవం తీసుకురండి

**నందవరం, జూన్ 19, ప్రభాతవార్త:** కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని తద్వారా బంగారు భవిష్యత్తు తీర్చి దిద్దుకోవడమే కాక తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలను ప్రతి విద్యార్థి తీసుకురావాలని మాచాపురం మాజీ సర ్పంచ్ ఖాశీం వలి పేర్కొన్నారు. మండల పరిధిలోని మాచాపురం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నేను బడికిపోతా కిట్లు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఎం వద్ద నుంచి మేడం వరకు మీకు ఉన్న సమస్యలు, ఇక్కడున్న ఇబ్బందులు మా దృష్టికి తీసుకురండి...మీ సమస్యల పరిష్కారంలో మేం కృషిచేస్తామని ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థిని సక్రమంగా క్రమశిక్షణతో పాఠశాలకు పంపించాలని మా గ్రామం మండలంలోని ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దే బాధ్యత మనందరి చేతుల్లో ఉందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్, గ్రామ టిడిపి సీనియర్ నాయకులు నడిపి పీరాసాబ్, గ్రామ యువ నాయకుడు పెద్ద వలి, మాబు వుశేన్, తేజేశ్వర్‌నాయుడు, టిడిపి కార్యకర్తలు బడేసాబ్, ప్రతాప్‌రెడ్డి, చిన్న హనుమంతు, గిత్త నరసప్ప, తలారి గోపాల్, వీరనాగేంద్ర, హరిబాబు, షాషావలి, ప్రమీలమ్మ, మమత, మాల కోటేశ్వర, మాల గంగన్న తదితర టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలి

**కర్నూలు విద్య, జూన్ 19, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో చదవడానికి నేషల్ టెస్ ్టంగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణకుమార్ డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అందులో 6 మంది విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్‌కు సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తుందని తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించిమెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దుచేయాలని దక్షిణాధి రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెబుతున్న కేంద్ర నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద ్యకు దూరం అవుతున్నారన్నారు. ఈవిద్యాసంవత ్సరం ఎన్‌టిఏ విడుదల చేసి పరీక్ష ఫలితాలపై పేపర్ లీకేజిపై సిట్టింగ్ జడ్జీతోవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# అంధ్రప్రదేశ్ రాజముద్రతోనే సర్వీసులు..!

**: సర్వీసుల సర్టిఫికెట్లుపాస్,పుస్తకాలు, కార్డులపై బొమ్మలు పార్టి రంగులు..?**
**: సచివాలయాలకు ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు చెక చెకా.. నిర్ణయాలు**

**నంద్యాల, జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి బారీ విజయం సాదించిడముతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారము చేసినప్పటి నుండి నిర్ణయాలు చెక చెకా తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల చెప్పిన విదముగా మొదటి సంతకము మెగా డియస్సి మీద పెట్టారు అనంతరము భూములు రీసర్వే రద్దు పై కూడా సంతకము చేసి మాట నిలబెట్టుకున్నారు. అనంతరము ప్రచారములో చెప్పిన విదముగా పి ంచనులు రూ 4000, అలాఏగ వికలాంగ పింఛనులు రూ 6000పై కూడా సంతకము చేశారు వీటిని అని ్నంటితో పాటు సచివాలయాలో గతంతో జగన్ బొమ్మతో కూడిన సట్టిపికెట్లు జారీ చేసేవారు అలాంటికి వెంటనే స్వప్తి చెప్పాలని అన్ని సచివాలయాలకు అదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ సమయంలో సచివాలయాలకు ఇచ్చినటువంటి హైసెక్యూర్టి పేపర్లను మాత్రమే ప్రస్తుతము ఉపయోగించాలని అదేశించింది. అలాగే హైసుక్యూర్టి పేపరుపై అంద్రప్రదేశ్ రాజముద్ర పోటో కలిగి ఉన్న సట్టిపికెటుఎల మాత్రమే అన్ని సర్వీసులను గ్రామవార్డు సచివాలయం ద్వారా అందించాల్సి ఉత్వర్వులు జారీ చేశారు అంటే గతంలో మాదిరిగా జగన్ ఇతర బొమ్మలు ఉన్న వాటిని వెంటనే తొలగించాని ఉత్తర్వులో పేర్కొన్నారు.2019 మే నెలకి ముందు ప్రారంభం అయ్యి 2019-2024 మద్య కొనసాగించిన ప్రభుత్వ పథకాల పేర్లు మరల 2019లో ఎలా ఉండేవో అ విదముగా మార్చు చేయాలని కూడ అదేశించారు.దీనిని బట్టి వైసిపి ప్రభుత్వం పథకాలకు పేర్లు మార్చిన తీరు తీసి వెంటనే 2014లో ఏర్పాట్లు చేసిన పథకాల పేర్లు పెట్టాలని దాని అర్థము కొత్తపేర్లు పట్టే వరకు వాటిని




సాదారణ పేరును మాత్రమే ఉపయోగించాలని అదేశించారు.అంద్రప్రదేశ ప్రభుత్వ అదికారిక వెబ్సైట్లో పార్టి జెండా రంగులను తీసివేయాలని ఉత్వర్వులు అందాయిఅలాగే అతిముఖ్యమైన ఉత్వర్లులో ఒకట్టైనరైతులకు సంబందించిన పాస్ పుస్తకాలపై ఎపి ప్రభుత్వ రాజమద్ర ఉండాలని ఇటీవల జారీ చేసిన మాజీ ముఖ్యమంత్రి పోటోను వెంటనే తొలగించాలని అదేశించారు. అలాగే లబ్దిదారుల కార్డులపై ప్రభుత్వం ద్వారా పంపినీ చేయబడిన పర్టిపికెట్లపై పార్టి జెండాలను సంబందించిన రంగులు ఉన్నట్లయితే వాటిని వెంటనే నిలుపుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.ఇలా ఎపి ప్రభుత్వ పాత వాటిని నాటి బొమ్మలను బొమ్మలీలుగా పరిగనించి అలాగే అ బొమ్మలు కనిపస్తే రంగు పడుద్దీ అనే రీతిలో పార్టి జెండాలు, బొమ్మలు కనిపిస్తే చర్యలు ఉంటాయని పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసినట్లు అయింది.

## బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**కొలిమిగుండ్ల, జూన్ 19, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి బడిఈడు పిల్లలను బడిలోనే ఉండాలనే నినాదంతో బస్టాండ్ అవరణలో మానవహారం నిర్వహించి తిరిగి పాఠశాలకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదోని డివిజన్‌లో తక్షణమే బీసీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి




**ఆదోనిలీగల్, జూన్19, ప్రభాతవార్త;** ఆదోని డివిజన్‌లో తక్షణమే బీసీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌ఓ ఆదోని డివిజన్ సెక్రటరీ శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రోడ్డుపై పీడీఎస్‌ఓ, డీఎస్ఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండిగ్రేట్ హాస్టల్‌లోనే యాదావిధిగా బీసీ క్యాటగిరికు అడ్మిషన్స్ కొనసాగించాలని, అలాగే కస్తూర్బాగాంధీ, గురుకుల, ఏపీ బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో అదనపు సీట్లు కేటాయించాలన్నారు. ఆదోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది విద్యార్థులు ఆదోనికి వచ్చి చదువుతున్నారని, ఇంత పెద్ద ఆదోని డివిజన్‌లో బీసీ హాస్టల్ లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే బీసీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. లేదా ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లోనే యదావిధిగా అడ్మిషన్లు కొనసాగించాలన్నారు. రానున్న రోజుల్లో కూడా విద్యార్థులకు అండగా ఉండడం, ఇదేవిధంగా కొనసాగితే విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, గౌస్, అరవింద్, డీఎస్ఎఫ్ నాయకులు కిరణ్, గౌతమ్, నరసింహులు, హుసేనప్ప, రఘు తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంబరాలు



**నందికొట్కూరుటౌన్, జూన్ 19, ప్రభాతవార్త ః**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం నందికొట్కూరు పట్టణంలో కాపు సంఘం నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని శ్రీరామ థియేటర్ అవరణలో మండ్లెం రామిరెడ్డి అధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా మండ్లెం రామిరెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పిఠాపురంలో అత్యధిక మెజారిటీతో గెలిచి నేడు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టడం హర్షణీయమన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెవవేర్చి పవన్ కళ్యాణ్ రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. జనసేన ఇన్‌చార్జ్ రవికుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేసిన అన్ని చోట్ల విజయం సాధించడం ఎంతో హర్షణీయమన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కేంద్ర బిందువు అయ్యారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని పవన్ కళ్యాణ్ ఒక్క సంవత్సరంలోనే చేసి చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవనంది హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, కాపులు తిమ్మారెడ్డి, రాము, శ్రీనివాసులు, రాంబాబు, కిశోర్, పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సంస్థను లాభాలబాట పట్టిద్దాం. ; డిపో మేనేజర్

**- ఆదర్శ ఉద్యోగులకు అభినందన**

**ఆదోనిలీగల్, జూన్19, ప్రభాతవార్త;** ఆర్టీసీ సంస్థను లాభాలబాట పట్టిద్దామని ఆదోని డిపో మేనేజర్ మహ్మద్‌రఫిక్ పేర్కొన్నారు. ఈ యేడాది ఏప్రిల్, మే నెలల్లో అధిక కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు, అత్యధిక ఆదాయం ఆర్జించిన కండక్టర్‌లను డిపో గ్యారేజీ ఆవరణలో బుధవారం డిపో మేనేజర్ మహ్మద్‌రఫీ అభినందించి ప్రశంసా పత్రాలను, నగదును అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తద్వారా సంస్థను లాభాలబాటలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఉత్తమ కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు రంగన్న, గోవిండ్, రంగన్న, కె.ఎం.దౌలా, కండక్టర్లు జి.పోతన్న, పంపన్న, వీరేశప్ప, ఎం.వెంకటేశ్వర్లు, ఉత్తమ మెకానిక్‌లు షరీఫ్, బ్రహ్మయ్య, సుధాకర్‌లు ఉన్నారన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి వారిని ఆదర్శంగా తీసుకొని సంస్థను లాభాటలబాటలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టఈఐ రాఘవేంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానిక్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓకేషనల్ ఎడ్యుకేషనల్ కోర్సులు

**- ఉమ్మడి జిల్లాలో 111 పాఠశాలలు ఎంపిక**

**నంద్యాల విద్య, జూన్ 19, ప్రభాతవార్తః** విద్యాసంస్కరణలో భాగంగా నూతన ప్రభుత్వం ప్రతే ్యక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాలల్లో ఓకేషనల్ ఎడ్యుకేషన్ కోర్సులు అమలుపరుచుటకు ప్రత్యేక మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్రంలో 818 పాఠశాలల అమలుకు శ్రీకారం చుడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతే ్యక అదేశాలు జారీచేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో 111 పాఠశాలల్లో ఒకేషనల్ ఎడు ్యకేషన్ కోర్సులు అమలు చేసేందుకు ప్రారంభించింది. విద్యార్థుల్లో వృత్తి విద్యాకోర్సుల నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కోర్సులను ప్రారంభించారు. సమగ్ర శిక్ష ద్వారా ప్రతి జిల్లాలో ఈ ఓకేషనల్ కోర్సులు అమలు చేసి విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న నైపుణ్యాలను వెలికితీసి ఒకేషనల్ కోర్సులు పూర్తి అయిన తరువాత వెంబడే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమగ్ర శిక్ష డైరెక్టరు శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. ఈఏడాది 2024-25 విద్యాసంవత ్సరానికి సంబంధించి ట్రేడింగ్ కోర్సులు అమలు పరిచేందుకు సన్నాహాలు ప్రారంభించారు. అందరికి కూడ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

## జనసేన కార్యకర్త మృతి....పార్టీకి తీరనిలోటు



**నందవరం, జూన్ 19, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన నందరంలో జనసేన కార్యకర్త గడ్డం చంద్ర తండ్రి గడ్డం లక్ష్మన్న అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం జనసేన మండల కన్వీనర్ సి ఎల్లప్ప ఆయన మృతదేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తమ కార్యకర్త తండ్రి మరణించడం చాల భాదకరం అన్నారు. జనసేన పార్టీ తరుపున వారి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాన్యం వేలంలో తగ్గిన ఆదాయం



**పాములపాడు, జూన్ 19, ప్రభాతవార్తః** మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో వెలసిన ఆలయాలకు సంబంధించి బుధవారం నిర్వహించిన మాన్యం భూముల వేలంలో దేవాదాయశాఖకు ఆదాయం తగ్గింది. గ్రామంలో ఈశ్వర, ఎల్లమ్మ దేవత, కేశవరామచంద్ర, ఆంజనేయస్వామి ఆలయాలకు సంబంధించి 113 ఎకరాలకు గాను 66 మంది రైతులు రూ.2 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు. కాగ, దేవాదాయశాఖకు రూ.17.20 లక్షల ఆదాయం సమకూరినట్లు వేంపెంట గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వాహణ అధికారి ఏ.డి వెంకటరమణ తెలిపారు. అయితే గత ఏడాది రూ.18.20 లక్షల ఆదాయం రాగ, ఈ ఏడాది లక్షరూపాయల ఆదాయం తగ్గినట్లు ఆయన పేర్కొన్నారు. వేలం పాటల్లో దేవాదాయశాఖ పర్యవేక్షణ అధికారి రామలింగారెడ్డి, పోలీస్‌సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముంపు బాధితుల వివరాల సేకరణ



**కొత్తపల్లి, జూన్19, ప్రభాతవార్త :** మండలంలోని సిద్దేశ్వరం,జానాలగూడెం,బలపాలతిప్ప గ్రామాలలో ఇరిగేషన్ డీఈ గీతామహాలక్ష్మి బుధవారం బాధితుల వివరాల సేకరణ చేపట్టారు.సోమవారం మాజీ ఎమె ్మల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కలెక్టర్ శ్రీనివాసులుకు సిద్దేశ్వరం,జానాలగూడెం,బలపాలతిప్ప గ్రామాల్లో నెలకొన్న భూ సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.దాంతో స్పందించిన అధికారులు బుధవారం బాధితుల వివరాల సేకరణ చేపట్టారు.సేకరణ వివరాల నివేదిక ఉన్నత అధికారులకు సమర్పిస్తామని ఇరిగేషన్ డీఈ గీతామహాలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయాలు అరికట్టండి

**- మండల సిపిఎం కార్యదర్శి దావీదు**

**కొలిమిగుండ్ల, జూన్ 19, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విచ్చలవిడగా జరుగుతున్న నాటుసారా విక్రయాలను అరికట్టాలని మండల సిసిఎం కార్యదర్శి దావీదు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమై కొలిమిగుండ్లతో ఏ వీధిలో చూసినా నాటుసారా విక్రయిస్తుండడంతో మహిళలు బయట తిరగలేకపోతున్నారని ఆరోపించారు. రాత్రి పగలు అన్న తేడా లేకుండా సారా విక్రయాలు జరుగుతుండడంతో మహిళలు అందోళన చెందుతున్నారన్నారు. పోలీస్ అధికారులు జోక్యంచేసుకొని నాటుసారా విక్రయాలను అరికట్టాలని తెలిపారు.

## కొలిమిగుండ్ల మండలంలో పర్యటించిన ఏపీఐసిజడ్ఎం



**కొలిమిగుండ్ల జూన్ 19, ప్రభాతవార్తః** మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏపీఐసి ఇండస్ట్రీయల్ ఏరియాలో్ల వున్న భూములను జడ్ఎం సోమశేఖర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం కొలిమిగుండ్ల తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహాశీల్దార్ నాగేశ్వర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇండస్ట్రీయల్‌కు గల భూములను సబ్‌డివిజన్ విషయంలో భూముల పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఈయన వెంట జడ్ఎం ఏఎం మాధవి, తదితరులు ఉన్నారు.

## 21న కోసిగి పంచాయితీ వేలాలు..



**కోసిగి, జూన్ 19, ప్రభాతవార్త :** మేజరు గ్రామ పంచాయితీకి ఆదాయ వనరులు, ప్రతిఫలమిచ్చు వ్యాపారములకు సంబందించి 2024-25 ఆర్థిక సంవత్సరంనకుగాను వేలాలను ఈ నెల 21వ తేది శుక్రవారం ఉదయం 11గంటలకు బహిరంగంగా మేజరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, మేజరు గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్‌లు బుధవారం విలేకర్లకు తెలిపారు. ఈ వేలాలలో పాల్గొను వారు వారపు సంత మార్కెట్‌కు(ఇందులో పశువుల సంత లేదు), బండిమెట్టకు డిపాజిట్ కిందరూ.50వేలు ప్రకారం, అలాగే ఆస్థి ధృవీకరణను రూ.2 లక్షలకు పెట్టాలన్నారు. అంతేకాక రహదారి రుసుముకు డిపాజిట్ రూ.5వేలు, దీనితో పాటు చిన్న, పెద్ద కమేలాలకు సంబందించి కూడా డిపాజిట్ రూ. 5వేలు వీటితో పాటు ఆస్థి ధృవీకరణ కింద రూ.25వేలను ఉంచాలన్నారు. అంతేకాక గ్రామ పంచాయితీ నోటిఫికేషలోని షరత్తులకు, నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవచ్చాన్నారు. ఈ వేలంలో పాటలు దక్కించుకున్న వారు పాడిన మొత్తంను ఒకే సారి పంచాయితీకి చెల్లించవలెనని,ఇతర వివరాలకు పంచాయితీ కార్యాలయపు పనివేళల్లో సంప్రదించాలని సూచించారు. కాగా సర్వత్రిక ఎన్నికల సందర్భంగాపంచాయతీ వేలాలను మూడు నెలల పాటు ఆలస్యంగా నిర్వహించడం జరిగిందని, కావున జూలై 1 తేది నుండి 2025 మార్చి 31 వరకు కొత్త వేలం పాటదారులు వస్తారని తెలిపారు..

## ఈ-ములాఖాత్ వీడియో కాలింగ్ సదుపాయం

**పత్తికొండ,జూన్ 19,ప్రభాతవార్త**



ఖైదీల సంక్షేమంలో భాగంగా పట్టణంలోని సబ్ జైలు నందు ఈ-ములాఖాత్ వీడియో కాలింగ్ సదుపాయాన్ని ప్రారంభించామని సబ్ జైలు అధికారి ఎస్ చంద్రమోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఖైదీల బంధువులు,కుటుంబీకులు ములాఖాత్ ద్వారా నేరుగా మాత్రమే కలుసుకుని మాట్లాడే వీలుండేదని పేర్కొన్నారు. తాజాగా జైళ్ల శాఖ ఆదేశాల మేరకు ఈ-ములాఖాత్ సదుపాయాన్ని కల్పిస్తున్నామని ఇందుకోసం ఈ-ములాఖాత్ అనే వెబ్ సైట్ కల్పించడమైందన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలి



**దేవనకొండ,జూన్ 19,ప్రభాతవార్త**
గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ అన్నారు. బుధవారం టిడిపి ఆద్వర్యంలో స్థానిక మండలంలోని తహాశీల్దార్,ఎంపిడిఓ,ఎంఈఓ కార్యాలయాలను టిడిపి నాయకులు సందర్శించి అక్కడున్న అధికారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య,రోడ్లు,డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కావున ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉచ్చీరప్ప,రామారావునాయుడు,వెలమకూరు సర్పంచ్ భాస్కర్, మల్లయ్య,మలకన్న,వెంకటస్వామి గౌడ్,ఆకుల వీరేష్,మల్లెపల్లె రంగడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దయ్య,గోవిందు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**దేవనకొండ,జూన్ 19,ప్రభాతవార్త**
మండలంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ప్రజలు,రైతులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా రైతుసోదరులు వృషభాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామాల్లోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ఊరేగింపులో ప్రతిభ కనబరిచిన వృషభాలను మేళతాళాలతో ఊరేగించారు.

## నెహ్రూనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో డయోరియాపై అవగాహన



**పగిడ్యాల, జూన్ 19,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం డయోరియాపై జి.శిరీష (ఎంఎల్‌హెచ్‌పి) గర్భవతులకు ,బాలంతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జి.శిరీష మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలోవుంచుకుని ఇండ్ల పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలనీ,చిన్నడబ్బాలు, రోళ్లుగాని, టెంకాయ చిప్పలుగానీ వర్షపునీరు నిల్వవుండకుండా చూసుకోవాలన్నారు. ఇండ్లలో గానీ డ్రమ్ములను గానీ గచ్చులు 2,3 రోజులకు ఒకసారి శుభ్రంచేసుకోవాలన్నారు. వేడినీరు కాసిచల్లార్చుకుని త్రాగాలనీ వంటకూడా వేడిగా చేసుకుని తినాలన్నారు. అలాగే దోమలు,ఈగలు వాలకుండా మూతలు కప్పిపెట్టాలనీ అదేవిధంగా ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలనీ ఎంఎల్‌హెచ్‌పి జి.శిరీష సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.షాజిదా, బి.నారాయణమ్మ, ఎస్.స్వర్ణలత, జె.రాములమ్మ, జి. భారతి, పి.రామలక్ష్మమ్మ, వై. వసుదామణి,ఆశాకార్యకర్తలు గర్భవతులు, బాలంతలు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో అధికారులు, ప్రముఖులు కృతజ్ఞతలు

: విజయోత్సవ అభినందనలతో ఎంఎల్ఏ బుడ్డా
: నియోజకవర్గంలో ప్రజలో దాగి ఉన్న అభిమానం
: పూలమాలలతో దుశ్శాలువలతో వెలు వెత్తుతున్న ప్రజా అధినేత
: నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు అండగా





**ఆత్మకూరు జూన్19,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజవకర్గం శాసన సభ్యునిగా ప్రజలు ఎన్నుకోని విజయం సాధించి మొదటిసారి టిడిపి పార్టీ కార్యాలయంలో అడుగు పెట్టిన శుభసందర్భంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు, నాయకులు, విద్యావంతులు పలువురు ప్రముఖులు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి బుదవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పెద్దఎత్తున్న పూలమాలతో, శాలువలతో కృతజ్ఞతలు తెలియజేశారు. విజయోత్సవ అభినందనలతో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రజాభిమానం అత్యధికంగా ఉండడంతో వెళువెత్తుతున్న ప్రజా అధినేతగా ప్రజలో నేటికి అభిమానంను కొనసాగిస్తునే ఉన్నారు. ఎన్నికల సమయంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపుకు కృషి చేసిన నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు, అభిమానులకు అండగా నిలిచే విదంగా ప్రభుత్వాని ముందుకు కొనసాగిస్తామని అభిమానులో భరోసా కల్పించారు. ప్రజలు ఎన్నుకోని తమ విజయానికి ఎంతో కృషి చేసిన నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులకు పార్టీ అభిమానులకు, శ్రేణులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, ప్రభుత్వ ఉద్యోగులు సబ్‌ట్రెజరి అధికారి సాజిద్‌బాష, మాలమహనాడు నాయకులు, ఎమార్పీఎస్ నాయకులు, అటవీశాఖ, శ్రీశైలం దేవదాయశాఖ అధికారులు, నియోజకవర్గంలోని మహనంది, బండిఆత్మకూరు, వెలుగోడు, సున్నిపెంట, ఆత్మకూరు నాయకులు, కార్యకర్తలు పలుశాఖల ఉద్యోగులు, పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గోన్నారు.

# టిడిపిలోకి ఎవరు వెళ్లినా.. వైసిపికి నష్టం లేదు

- అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలను ధీటుగా ఎదుర్కొంటాం
- బిసి కార్డు ప్రభావంతోనే వైసిపికి మెజార్టీ తగ్గింది : పురుషోత్తంరెడ్డి

**పెద్దకడుబూరు,జూన్ 19, ప్రభాతవార్త**

టిడిపిలోకి ఎవరు వెళ్లినా వైసిపికి వచ్చే నష్టము ఏమీ ఉండదని అధికార పార్టీ టిడిపి నాయకులు దౌర్జన్యాలకు దిగితే ధీటుగా ఎదుర్కొంటామని కార్యకర్తలకు ఏ చిన్న సమస్య వచ్చినా తామంతా అండగా ఉంటామని గ్రామ సర్పంచ్‌ల సమస్యలపై ఎంత దాకైనా వెళ్లి పోరాడుతామని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. నిన్న వార్త దినపత్రికలో టిడిపిలోకి పెద్దకడుబూరు సర్పంచ్ రామాంజినేయులు అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో మండల వైసిపి నాయకులు స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపి పార్టీకి ఓట్లు వేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బిసికార్డు ప్రభావంతోనే పెద్దకడుబూరు మండలంలో వైసిపి పార్టీకి ఆశించిన స్థాయిలో మెజార్టీ రాలేదని కొన్ని గ్రామాల్లో తమ పార్టీలోనే గ్రూపుల వ్యవహారం కూడా ప్రభావం చూపిందన్నారు. టిడిపిలోకి ఏ సర్పంచ్ వెళ్లినా,నాయకులు వెళ్లినా వైసిపి పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదన్నారు. వైసిపి కార్యకర్తలను ఏకం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యకర్తలకు ఏ ఇబ్బందులు వచ్చినా తక్షణమే స్పందించి అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కూడా పార్టీ మారడం లేదన్నారు. మండలంలో మెజార్టీ సర్పంచ్‌లు వైసిపి వాళ్లే ఉన్నారని సర్పంచ్‌లు,అధికారులు విధులకు అధికార టిడిపి పార్టీ నాయకులు ఆటంకం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అధికారం కోల్పోయామని ఏ కార్యకర్త ఆందోళన చెందవలసిన అవసరం లేదని మీ వెన్నంటే మేము అంతా ఉంటూ ప్రజల పక్షాన పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవిచంద్రరెడ్డి,దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి,పూజారి ఈరన్న,ముక్కరన్న,అర్లప్ప,నాగేంద్రగౌడ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ స్కేటింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులకు



**కర్నూలు హాస్పిటల్, జూన్ 19, ప్రభాతవార్త:**
ఈనెల 21 నుంచి 24 వరకు తిరుపతి నగరంలో జరగబోయే జోనల్ స్థాయి స్కేటింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయినట్లు జిల్లా స్కేటింగ్ సంఘం ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఎంపికయిన క్రీడాకారులను ఆయన స్కేటింగ్ రింగ్ అభినందించారు. జోనల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలు జయంత్, శృతిక్, మాన్విశ్రీ, సాహితీ, జశాంక్, ఆర్య, సాయిదత్తేష్‌లు ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో కోశాధికారి అబుబకర్, స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధ్యతతో పని చేద్దాం : ఎమ్మెల్యే జయసూర్య




**నందికొట్కూరు, జూన్ 19, ప్రభాతవార్త :**
ప్రజల కోసం మనమంతా బాధ్యతతో పని చేద్దామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్ని ప్రభుత్వ శాఖల అధికారులనుద్దేశించి అన్నారు. స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో బుధవారం మొట్టమొదటిసారి మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల పనితీరును సంబంధిత శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఐదేళ్లలో మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన పనుల గురించి అరా తీశారు. ఏయే పనులు ఎంత వరకు వచ్చాయి, పలు చోట్ల పనులు ఎందుకు నిలిచిపోయాయి, ఎందువలన నిలిచిపోయాయి అనే విషయాల గురించి చర్చించారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో ఇలాంటి సమస్యలు వుండేవి కావని ఎమ్మెల్యే అన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై సంబంధిత ఉన్నతాధికారులతో చర్చిస్తానన్నారు. రైతులకు సంబంధించి ఏ పనులు అయినా త్వరితగతిన పూర్తి చేయాలని, ఎక్కడా జాప్యం జరుగకూడదన్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, వారిని పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, ఎక్కడి సమస్యను అక్కడే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిశాఖ పనితీరును ఇకపై క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. విద్యాశాఖతో పాటు పలు అధికారుల పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు కొన్ని మధ్యలోనే నిలిచిపోయాయని, వాటి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దామోదర్‌రెడ్డి, ఈఓఆర్‌డి సంజన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**కర్నూలు రూరల్,జూన్ 19,ప్రభాతవార్త**
కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరిగెల మురళీకృష్ణ ఆద్వర్యంలో రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుకలు బుధవారం కర్నూలు నగరంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ సమీపాన ఉన్న అమ్మ అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. దాదాపు 40మంది విద్యార్థులున్న ఈ ఆశ్రమంలో కర్నూలు జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కె బాబురావు,పరిగెల మురళీకృష్ణలు కేక్‌కట్ చేసి వారికి కేకును అందచేశారు. అలాగే ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. అదేవిధంగా 40మంది విద్యార్థులకు విద్యాసామాగ్రి నోట్‌బుక్స్, పెన్ను,పెన్సిల్స్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్‌సి సెల్ లాజరస్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆమన్,ప్రతాప్,తిప్పన నాయుడు,సాయికృష్ణ యాదవ్,మధు,శివ, ఇస్మాయిల్,సూరి,సామెల్,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసి చాగలమర్రి టీడీపీ నాయకులు



**చాగలమర్రి ,జూన్ 19, ప్రభాతవార్త:**
ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన భూమా అఖిలప్రియను చాగలమర్రికి చెందిన టీడీపీ నాయకులు 4వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం ఆళ్లగడ్డలోని భూమా అఖిలప్రియ నివాసంలో ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జెట్టి బాలుడు, జెట్టి ప్రసాద్, దస్తగిరి, షబుల్ మొహిద్దీన్, జెట్టి ప్రవీణ్, జెట్టి సురేష్, టైలర్ ఖాదర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు పరిహారం ఇవ్వాలి

**ఆలూరు,జూన్ 19,ప్రభాతవార్త**
జిల్లాలో రబీలో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు నష్ట పరిహారం ఇవ్వాలని ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,సహాయ కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షులు హనుమంతు,సహాయ కార్యదర్శి కోటకొండ సూరి,నాయకులు సిద్దయ్యగౌడ్,ఈరన్న,రంగస్వామి,ధనుంజయ,పరమేష్,సిఐటియు జిల్లా నాయకులు కెపి నారాయణస్వామిలు అన్నారు. బుధవారం కేంద్ర కరువు పరిశీలన బృందం ఆలూరులో పర్యటించి రైతులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 2023-24ఖరీఫ్,రబీ సీజన్లలో వివిధ రకాల పంటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు తగిన నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పటివరకు ఇచ్చిన ఎకరాకు రూ.6300లు మాత్రమే అయినా అందరికీ అందలేదన్నారు. ఈ పరిస్థితుల్లో రబీలో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు తక్కువ కాకుండ నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. జిల్లాలో వేరుశనగ 2773మంది రైతులు 3వేల హెకార్లు,మొక్కజొన్న 4300మంది 5050హెక్టార్లు,కందులు 773మంది 473హెక్టార్లు,జొన్న 22777మంది 22014హెక్టార్లు,మినుములు 5864మంది 4891హెక్టార్లు,వరి 1512మంది 1155హెక్టార్లు,కొర్ర 1225మంది 1210హెక్టార్లు,పప్పుశనగ 71055మంది 73871హెక్టార్లలో మొత్తం 110279మంది రైతులు 112000హెక్టార్లలో నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ ద్వారా పై గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. ఇంకా అనేకమంది రైతులు అనేక రకాల పంటలు వేసి నష్టపోయారన్నారు. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే ఎకరాకు రూ.10వేలు పరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం కేంద్ర కరువు బృందం అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# ఉద్యాన పంటలతోనే .. ఆర్థికాభివృద్ధి



**కొత్తపల్లి,జూన్19,ప్రభాతవార్త :**
ఉద్యాన పంటలతోనే రైతులు అర్థికంగా అభివృద్ధి,లాభాలు అధికం అని రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పించి సాగుచేసుకొనేల ఫీల్డ్ అసిస్టెంట్ లు ప్రోత్సహించాలని ఏపీఓ రేష్మ సూచించారు.బుధవారం స్థానిక ఉపాధిహామి కార్యాలయం నందు హౌసింగ్ శాఖ,ఉపాధిహామి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యాన పంటల ద్వారా రైతులు అర్థికంగా అభివృద్ధి చేంది అధిక లాభాలు పొందుతారన్న విషయాలను గ్రామాలలోని ఫీల్డ్ అసిస్టెంట్ లు వారి గ్రామాల పరిధిలో రైతులకు ఉద్యానవన పంటల సాగువల్ల కలిగే లాభాలను తెలిపి
సాగుచేసుకోనేలా ప్రోత్సహించాలని సూచించారు.మండలంలో ఇప్పటి దాక 157 ఎకరాల పండ్లతోటల సాగు చెసేందుకు ముందుకు వచ్చారన్నారు. ఇందులో 16 రకాల పండ్లమొక్కలను ఉపాధిహామి ద్వారా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.5 ఎకరాల లోపు చిన్న,సన్నకారు రైతులు ఇంకా ధరఖాస్తు చేసుకునే రైతులు ఉంటే 3,4 రోజులలో ధరఖాస్తు చేసుకోవచ్చాన్నారు.కార్యక్రమంలో ఐటిడీఏ ఏపీఓ రాజునాయక్,సీసీ

# ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రత్యేక అభినందనలు

: మిట్టకందాల మహ్బాతుల్లా
: మొదటిసారి పార్టీ కార్యాలయంలో వార్డు ప్రజలతో కలయిక
: పట్టణ అభివృద్ధి ఎంఎల్ఏ బుడ్డాతోనే సాధ్యం
: టిడిపిలో మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడే ప్రజా అధినేత

ఆత్మకూరు జూన్19,ప్రభాతవార్త: శ్రీశైలం నియోజకవర్గంలో మైనార్టీల సంక్షేమం టిడిపి ప్రభుత్వంతోనే సాద్యమవుతుందని 8వ వార్డు కౌన్సిలర్ మిట్టకందాల మహ్బాతుల్లా పేర్కొన్నారు. బుదవారం టిడిపి కార్యాలయంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని మొదటి సారిగా గౌరవ ప్రదంగా పూలపుష్పం ఇచ్చి వార్డు ప్రజలతో కలసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఎంఎల్ఏతో ఒకరికి ఒక్కరు అలింగనం చేసుకోని కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అభివృద్ధి శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయంతో అభివృద్ధి చేస్తూ కులమతాల మద్యం ఎలాంటి విబేదాలు లేకుండా సూపరిపాలన కొనసాగించే ఏకైక నాయకుడు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్‌డిఏ కూటమితో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి యువగళం పేరుతో యువతకు అన్ని రంగాలలో అవకాశం కల్పించి పార్టీని గౌరవ ప్రదంగా నడిపించిన నారా లోకేష్‌కు, జిల్లా మంత్రులకు, టిడిపి పెద్దలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వనగర్ బలిజపేటలో చోరీ

- రూ.2.50 లక్షలు, 5 తులాల బంగారు



**నంద్యాల క్రైం, జూన్ 19, ప్రభాతవార్త:**
ఇంటికి తాళం వేసిన విశ్వనగర్‌లో గుర్తుతెలియని దొంగలు భారీగా చోరికి పాల్పడ్డారు. బాధితుడు జి నాగేంద్ర వివరాల మేరకు వెలుగోడు మండలం ప్రాంతంలోని వారి బంధువులు సుంకులమ్మకు చేస్తుండగా కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి వెళ్లారు. మంగళవారం ఇంట్లో గుర్తుతెలియని దొంగలు దోపిడికి పాల్పడ్డారని తాళం పగలగొట్టారని సమాచారం ఇచ్చారు. హుటాహుటిన నాగేంద్ర, కుటుంబ సభ్యులు విశ్వనగర్ బలిజపేటకుచేరుకొని ఇంట్లో జరిగిన దొంగతనాన్ని చూశారు. ఈమేరకు నంద్యాల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సిఐ రాజారెడ్డి పోలీస్‌సిబ్బంది ఘటన స్థలానికిచేరుకున్నారు. దొంగతనంపై సిఐ విచారణలో రూ.2.50 లక్షల నగదు, 5 తులాల బంగారు దోచుకెళ్లారని సిఐ ముందు వాపోయారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక్కసారిగా పెరిగిన ధరలు .. సామాన్యులు ఆర్థికభారంతో విలవిల

**నంద్యాల విద్య, జూన్ 19, ప్రభాతవార్త:**
ఒకపక్క నిత్యావసర సరుకుల ధరలతో పాటు కూరగాయల ధరలు భారీగా పెరగడంతో పచ్చడి మెతుకులే పరమాన్నంగా భుజించే రోజులు వచ్చాయి. అయితే ఒక్కసారిగా సబ్బులు, నూనెలు, షాంపులు, నెట్‌కేఫ్ కాఫీలు, న్యూడిల్స్ ధరలు విపరీతంగా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టకముందే ఈ ధరలు ఒక్కసారిగా పెరగడంతో సామాన్యులు ఆర్థికభారంతో విల విలలాడుతున్నారు. కంపెనీలు ముడిపదార్థాల సరుకులు పెరగడంతో ఈ ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంటున్నారు. సబ్బులు, బాడీ వాష్‌లు, న్యూడిల్స్ కొన్ని కంపెనీలు ధరలు పెంచేశాయ్ దీంతో. సబ్బులు, బాడీవాష్‌ల ధరలు 2 నుంచి 9 శాతం పెరగగా జుట్టు సంరక్షణ నూనెలు 8 నుంచి 11 శాతం పెరిగాయి. ఎంపిక చేసిన ఆహార పదార్థాల ధరలు 3, నుంచి 17 శాతం పెరిగాయి. మరికొన్ని ఉత్పత్తులు 3 శాతం పెరగగా షాంపులు, స్కిన్ ప్రొడక్టు ఉత్పత్తుల ధరలు 4 శాతం పెరగనున్నాయి. నెస్‌లేకాఫీ పొడి ధరలు 8 నుంచి 10 శాతం, ఓర్ప్ న్యూడిల్స్ ధరలు 17 శాతం పెరిగాయి. ఇలా ధరలు పెరగడంతో సామాన్యులు విల విలలాడుతున్నారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోని నిత్యావసరాల సరుకుల ధరలతో పాటు కూరగాయల ధరలు తగ్గించి సామాన్య ప్రజలను అదుకోవాలని వారు కోరుతున్నారు.

